విశాలాంధ్ర అనకాపల్లి
శనివారం 4, మే, 2024



ప్రభుత్వ పింఛన్లకు పడిగాపులు

విశాలాంధ్ర - చోడవరం: ప్రభుత్వ పింఛన్లకు మూడవ తేది వచ్చినా బ్యాంకులు, సీఎస్పీ (కస్టమర్ సర్వీస్ సెంటర్) దగ్గర మండుటెండలో పడిగాపులు కాస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల వేళ ప్రభుత్వ యంత్రాంగం తీసుకోవలసిన అధికారిక అనాలోచిత నిర్ణయాల కారణంగా మండు టెండల్లో వృద్ధులు, దీర్ఘకాలిక రోగులు ఆశతో ఎదురుచూస్తున్నారు. పింఛన్లపై రాజకీయ పార్టీల తగాదా వృద్ధుల ప్రాణం మీదకు తెచ్చిన ట్లయింది. ఉన్నతాధి కారులు సమాలోచన చేసి తీసుకోవలసిన అధి కారిక నిర్ణయాలు కోర్టుల చుట్టూ తిరుగుతూ, ఆరు పదులు దాటిన వృద్ధులను కాళ్లరిగేలా తిప్పుతున్నారు. మహా వేడి, మండుటెండలో ప్రాణాలు పోతే ఎవరు దిక్కు అని ప్రశ్నిస్తు న్నారు. పింఛన్‌దారులు హఠాత్ మరణం, వడదెబ్బలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

జాతీయ కాంగ్రెస్‌కు పూర్వ వైభవం

విశాలాంధ్ర - చోడవరం: జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగతా శ్రీనివాసరావు అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలోని కన్నం పాలెం గ్రామంలో శుక్రవారం పర్యటించి, ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకుని, జాతీయ కాంగ్రెస్ పార్టీను ఆదరించాలని కోరుతు న్నారు. గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న రైతు బిడ్డలు, వ్యవసాయ కార్మికుల దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇస్తానన్న హామీలను వివరించారు. రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, ఉపాధి కూలీకి 400 రూపాయలు ఇస్తామని తెలియజేసారు. గ్రామాల్లో జాతీయ కాంగ్రెస్ పార్టీను ప్రజలు గొప్పగా ఆదరిస్తున్నారు.

రాజకీయాలను వ్యాపారం చేసిన బీజేపీ, వైసీపీలు

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వేగి వెంకటేష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: బీజేపీ, వైసీపీలు ఒక్క అవకాశంతో అధికారంలోకి వచ్చి రాజకీయాలను వ్యాపారం చేసాయని కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పార్లమెంటరీ అభ్యర్థి వేగి వెంకటేష్ అన్నారు. అనకాపల్లి రోటరీ క్లబ్ ఆద్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యా ంగాన్ని పరిరక్షించండి... ఇండియా కూటమిని గెలిపించండి అని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ అధికారంలోకి వస్తే మొదటి సంతకం ప్రత్యేక హోదాపైనే మొదటి సంతకం చేస్తార న్నారు. మనకు శ్రీరామ రక్ష లాంటి పోలవరం ప్రాజెక్టు కాంగ్రెస్ పూర్తి చేస్తుం దన్నారు. వైసీపీ, బీజేపీ ఎంపీ అభ్యర్థులు లోపాయికారి ఒప్పందం చేసు కున్నారన్నారు. చేస్తున్న మోసాలను నయవంచన అనే పుస్తకం ద్వారా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ విజయ రామారావు, విభజన హామీ కార్యదర్శి చలసాని శ్రీనివాస్, మాజీ ఐఏఎస్ అజయ్ శర్మ, అనకాపల్లి నియోజక వర్గ ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన సాధ్యం

కాంగ్రెస్ అభ్యర్థి బోని తాతారావు

విశాలాంధ్ర - నక్కపల్లి: సుస్థిరమైన పాలన అందించేది ఒక్క కాంగ్రెస్ మాత్రమేనని, సమగ్ర అభివృద్ధి, స్వచ్ఛమైన ప్రజాస్వామ్యానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని ఇండియా కూటమి, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బోని తాతారావు అన్నారు. ఈ సందర్భంగా మండ లంలో శుక్రవారం బుచ్చిరాజుపేట, చుక్కలవాని లక్ష్మీపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు బుచ్చిరాజుపేట, చుక్కలవానిలక్ష్మీపురం గ్రామాల్లో ఉపాధి హామీ కార్మికులను కలిసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర అభివృద్ధి, స్వచ్ఛమైన ప్రజాస్వామ్యానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తుందని, సమాజంలో ప్రతి ఒక్కరు ఆర్థికంగా బలపడి జీవించాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, గ్రామస్థాయిలో అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చిత్తశుద్ధితో అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. సుస్థిరమైన పాలనకు కాంగ్రెస్ నాయకత్వం పెద్దలంతా సమాలో చనలు చేస్తున్నారని, చక్కని ప్రజాస్వామ్యం వర్ధిల్లడానికి హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్య క్రమంలో ప్రగడ చక్రరావు, గోవింద్, కాశీరావు తదితరులు పాల్గొన్నారు.

గంటవానిపాలెంలో వైసీపీకి షాక్

విశాలాంధ్ర - మునగపాక: మునగపాక మండలం గంటవానిపాలెం గ్రామానికి చెందిన హరిగా రమణ, లక్కవరపు శ్రీను, కోన అప్పలరాజు ఆధ్వర్యంలో ఎలమంచిలి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి సుందరపు విజయకుమార్ సమక్షంలో పలువురు అచ్యుతాపురం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశు రాం, మండల ప్రధాన కార్యదర్శి కాళ్ళ చంద్ర మోహన్, ఆళ్ల వెంకటేశ్వరరావు జన సైనికులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ నమూనాతో కూటమి ప్రచారం

విశాలాంధ్ర - పాయకరావుపేట: రానున్న ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌లకు ఓట్లు వేసి గెలిపించాలని కూటమి పార్టీల నాయకులు పోస్టల్ బ్యాలెట్ నమూనాతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, తోట నగేష్, గొర్రెల రాజబాబు, యాళ్ల వరహాల బాబు, మజ్జూరి నారాయణరావు, గూటూరు శ్రీనివాసరావు, లెక్కల గోవింద నాయుడు, వేముల వెంకటేశ్వరరావు, జూరెడ్డి ప్రసాద్, ఆచంట దొర, పల్లా విలియం కేరి, గొల్లపల్లి నాగు, శివలంక నాగమల్లి, బి.ఎస్.నారాయణ, వేములపూడి అప్పారావు, గంపల చినరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయండి

విశాలాంధ్ర - అచ్యుతాపురం: ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సీఐ బుచ్చిరాజు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలో పూడి మడక, మడుతూరు, దొప్పెర్ల, దిబ్బపాలెం గ్రామాలలో సీఐ బుచ్చిరాజు ఆధ్వర్యంలో పోలీసు బలగాలు, కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకునేలా పోలీసు నిఘా ఉంచినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ, నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. వీరి కోసం పూడిమడక తుఫాన్ రక్షిత భవనంలో ఏర్పాట్లు చేశామన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

విశాలాంధ్ర - అచ్యుతాపురం: ఫ్యాను గుర్తుకు ఓటేసి యలమంచిలి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు) ను మరోసారి అఖండ మెజార్టీతో గెలిపించాలని విమలానాయుడు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం అచ్యుతాపురం గ్రామ సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి యలమంచిలి ఎమ్మెల్యేగా కన్నబాబురాజును, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర - యలమంచిలి: మండలంలోని సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం అందరూ బాధ్యతగా తీసుకోవాలని, ధర్మ పరిరక్షణ అందరి బాధ్యతని సమరసతా సేవా ఫౌండేషన్ యలమంచిలి ఖండ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు. యలమంచిలి పరిధిలో ఎర్రవరం దర్గమ్మ ఆలయంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతి గ్రామంలో దేవాలయం కేంద్రంగా వారం వారం భజన, ఏకాదశి నగర సంకీర్తన, ప్రతి పౌర్ణమికి సామూహిక హారతి జరుగుతుంటుందని తమవంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనరచ రాజాన సత్యన్నారాయణ, దంట్ల రాము, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి జనసేనలో చేరిక

విశాలాంధ్ర - పరవాడ: పండలంలో పలు చోట్ల అధికార వైసీపీ నుంచి జనసేనలోకి చేరికలు కొనసాగుతున్నాయి. ఈదులపాక భోనంగి గ్రామం నుంచి వైస్ సర్పంచ్ మేడిశెట్టి వెంకటరమణ, వెంకటసత్యవతి, మాజీ ఉపసర్పంచ్ అర్జున పింగ్‌రావు, నాయకులు రాయినీలబాబు, బొండా తారకరమేష్‌కుమార్, మేడిశెట్టి శంకరరావుతో పాటు మరి కొందరు జనసేన పార్టీలో చేరారు. సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్‌కాసులు ఆధ్వర్యంలో వీరందరికీ పెందుర్తి ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీ విజయానికి కృషి చేయాలని పంచకర్ల సూచించారు.

వైసీపీని గెలిపించండి: ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

విశాలాంధ్ర - యస్.రాయవరం: వచ్చే ఎన్నికల్లో వైసీపీని గెలిపించాలని శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి కోరారు. శు క్రవారం మండలంలో ఎస్.రాయవరం బంగారమ్మ పాలెం, రేవు పోలవరం, గుడివాడ తదితర గ్రామాల్లో ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేనని అన్నారు. మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటే పథకాలన్నీ కొనసాగుతాయని టీడీపీ అధికారంలోకి వస్తే పథకాలు రావని వివరించారు. పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారద కుమారి, జెడ్పీటీసీ కాకర దేవి, ఎంపీపీ కోన లోవలక్ష్మి, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఉమాదేవి, జిల్లా వైసీపీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, సర్పంచులు భూపతి అప్పారావు, మైలపల్లి శ్రీను, లోవరాజు, ఎంపీటీసీలు బైపా శ్రీనివాసరావు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలు పరిష్కరిస్తా: సూదికొండ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: తనను అనకాపల్లి శాసనసభ్యునిగా గెలిపిస్తే అనకాపల్లి నుండి విశాఖ వరకు బస్‌పాస్ సదుపాయం కల్పిస్తానని బహుజన్ సమాజ్ పార్టీ అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి సూదికొండ మాణిక్యాలరావు అన్నారు. శుక్రవారం అనకాపల్లి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి సూదికొండ మాణిక్యాలరావు మాట్లాడుతూ అనకాపల్లి పరిసర ప్రాంతాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు సంవత్సరాల తరబడి ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అనకాపల్లి నుండి విశాఖ వరకు బస్ పాస్ సమస్యను తాను శాసనసభ్యుడిగా గెలిచిన వెంటనే పరిష్కరిస్తానన్నారు. తాను గెలిచిన వెంటనే అనకాపల్లి మీదుగా వెళ్లే ప్రతి బస్సు అనకాపల్లి ఆర్టీసీ డిపోలోకి వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో పారిశుధ్య పరిస్థితి మెరుగుకు తగిన చర్యలు చేపడతానని అన్నారు.

కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

విశాలాంధ్ర - దేవరాపల్లి: మాడుగుల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తికి మద్దతుగా తాజా మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శు క్రవారం బండారు సతీమణి మాధవిలతతో కలిసి శుక్రవారం ఉపాధి కూలీలతో సమావేశమయ్యారు. రానున్న ఎన్నికల్లో మాడుగుల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తిని, అనకాపల్లి పార్లమెంటు కూటమి అభ్యర్థి సీఎం రమేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇటీవల కాలంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడుతో విభేదించిన కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు ఎంపీపీ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అనంతరం గ్రామ ప్రజలు, అభిమానులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు కిలపర్తి దంపతులు కూటమికి మద్దతు పలికారు. దీంతో మండల కేంద్రం దేవరాపల్లిలో ఎన్నికల వేడి మరింత పెరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలిబాబు, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, జి.మురళి, టీడీపీ నాయకులు గుల్లిపల్లి అర్జునరావు, గొర్లె దేముళ్ళు, గవిరెడ్డి దేముళ్ళు, బండారు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

హాకీ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర - నక్కపల్లి: మండల కేంద్రంలో బియస్ హాకీ ఆధ్వర్యంలో హాకీ క్రీడా ప్రాంగణంలో వేసవి ప్రత్యేక హాకీ శిక్షణ శిబిరం ప్రారంభం అయింది. ఈ శిబిరాన్ని ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, జాతీయ సీనియర్ క్రీడాకారుడు గాజుల రామచంద్రరావు, హాకీ కార్యదర్శి కొల్నాటి తాతాజీ, కొల్నాటి నానాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ వేసవిలో క్రీడాకారులకు హాకీలో ప్రత్యేక తర్ఫీదు ఇవ్వడమే కాకుండా వారికి దాతలు సాయంతో డైట్ కూడా ఇవ్వడం జరుగుతుందని, క్రీడాకారులకు అవసరమగు క్రీడా సామాగ్రి అధ్యక్షులు చిన్న అప్పారావు వారి మిత్రులు అందజేయడం అభినందనీయం అని అన్నారు. ఈ వేసవి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నెల రోజులు పాటు జరుగుతుంది అని అన్నారు. ఈ ప్రత్యేక శిక్షణ వల్ల రాబోయే అన్ని విభాగాల సెలక్షన్స్‌లో క్రీడాకారులు ఇంకా అనేక మెలకువలు నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ రాంబాబు, రంజిత్, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర - పాయకరావుపేట: పోలీస్ స్టేషన్లో కేసు పెట్టారని మనస్తాపానికి గురై పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన గుడాల రాజేష్ (22) ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై జోగారావు తెలిపారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం ఈనెల 1వ తేదీన గుడాల రాజేష్‌కు దుర్గా కాలనీకి చెందిన బంగారు సంతోష్ కుమార్‌కు చిన్నపాటి వివాదం జరిగింది. దీనిపై బంగారు సంతోష్ కుమార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా రాజేష్‌తో పాటు మరో ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై సంతోష్ కుమార్ తప్పుడుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని మనస్థాపం చెంది రాజేష్ ఇంట్లో ఉరి వేసుకోగా బంధువులు గమనించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రాజేష్ ను ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి రాజేష్ మృతి చెందాడు. తన సోదరుడు రాజేష్ పై తప్పుడు కేసులు పెట్టడం వల్లనే మనస్థాపానికి గురై ఉరిపోసుకుని మృతి చెందాడని మృతుడు సోదరుడు గుడాల వెంకటేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు రాజేష్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జోగారావు తెలిపారు.

వైసీపీతోనే రాష్ట్రానికి మేలు: వైసీపీ అభ్యర్థి ఈర్లె అనురాధ

విశాలాంధ్ర - వి.మాడుగుల: వైసీపీతోనే రాష్ట్రానికి మేలు జరుగుతుందని మాడుగుల నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి ఈర్లె అనురాధ అన్నారు. శుక్రవారం మాడుగుల మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేశారన్నారు. తన తండ్రి బూడి ముత్యాలనాయుడు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశారన్నారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ వైసీపీని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాళపురెడ్డి వెంకట రాజారామ్, మండల పార్టీ అధ్యక్షులు పెదబాబు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

FORMAT C1

Declarationaboutcriminalcases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)
Name and address of candidate: **Vegi Venkatesh**, S/o.Baburao, R/o. D.No.50-52-4/2, GVMC 9th Ward, Visakhapatnam, Visakhapatnam District.
Nameofpolitical party: **INDIAN NATIONAL CONGRESS (INC)**
(Independent candidates should write "Independent" here)
Name of Election: **Parliamentary Elections -2024**
*Name of Constituency: 05-ANAKAPALLE PARLIAMENTARY CONSTITUENCY
I, **Vegi Venkatesh**,(name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending criminal cases

SL. No	Name of Court	Case No.anddated	Statusof case(s)	Section(s)ofActsconcerned and briefdescriptionofoffence(s)
1	Not Applicable	Cr No.255/ 2023 pending with Anakapalle Town Police Station	Under section 324, 323 r/w 34 of IPC	For alleged offences which is pending investigation as per the information given by SHO of Anakapalle Town Police Station and same is disclosed as an abundant caution

(B)Details about cases of conviction for criminal offences

SL. No	NameofCourt& date(s)of order(s)	Descriptionofoffence(s)& punishmentimposed	MaximumPunishment Imposed
NA	Not Applicable	Not Applicable	Not Applicable

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs,mention the election concerned in place of name of constituency.

Sd/- (Vegi Venkatesh)
Anakapalle Parliamentary Constituency

FORMAT C1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)
Name and address of candidate:**Illa Rama Gangadhara Rao,** S/o.(late) Subbarao, R/o. D.No.1-3-45, Gandhinagar, Anakapalle, Anakapalle District-531001.
Name of political party: **INDIAN NATIONAL CONGRESS (INC)**
(Independent candidates should write "Independent" here)
Name of Election:General Elections HOM/APLA-2024
*NameofConstituency: 30 - ANAKAPALLE ASSEMBLYCONSTITUENCY
I, Illa Rama Gangadhara Rao, (nameofcandidate), a candidate for the above mentioned election,declare for public information the following details about my criminal antecedents:

(A)Pending criminal cases

SL. No	Name of Court	Case No.and dated	Status of case(s)	Section(s) of Actsconcerned and brief description ofoffence(s)
1	Not Applicable	Cr No. 181/ 2016 pending with Anakapalle Town Police Station	Under section 452, 354B, 509, 324, 427, 323 r/w 34 of IPC	For alleged offences received 41A notice by SHO, Anakapalle Town P.S. in an implication by Challapalli Manasa Devi and others, for supporting one poor widow woman namely Chavitina Ramanamma from illegal eviction from her house by aforesaid trespassers/ complainantin year 2016.
2	Not Applicable	Cr No.255/ 2023 pending with Anakapalle Town Police Station	Under section 324, 323 r/w 34 of IPC	For alleged offences which is pending investigation as per the information given by SHO of Anakapalle Town Police Station and same is disclosed as an abundant caution

(B)Details about cases of conviction for criminal offences

SL. No	NameofCourt& date(s)of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
NA	Not Applicable	Not Applicable	Not Applicable

In the case of election to Council of States or election to Legislative Council by MLAs,mention the election concerned in place of name of constituency.

Sd/- (Illa Rama Gangadhara Rao)
Anakapalle Assembly Constituency

విశాలాంధ్ర
అనకాపల్లి
పేజి: 2
శనివారం 4, మే, 2024

యాదవులకు సముచిత స్థానం ఇచ్చింది జగనే

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: యాదవులకు సముచిత స్థానం ఇచ్చింది జగన్మోహన్ రెడ్డి అని మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. అనకాపల్లి జిల్లా తుమ్మపాల గ్రామంలో యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైసీపీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి విశాఖ మేయర్ గొలగాని వెంకట హరి కుమారి, పార్లమెంటు సభ్యురాలు బి.వి.సత్యవతి, వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు, అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం విలువ ఇవ్వలేని యాదవులకు వైయస్ జగన్మోహన్ రెడ్డి చాలా ప్రాముఖ్యతను మనకు ఇవ్వడం జరిగిందని దేశ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి ఎవరు వచ్చిన మొట్టమొదటిగా కలవడానికి అవకాశం కల్పించినట్లుగా మీలో ఒకరినైనా యాదవ కులానికి సంబంధించిన తనను మేయర్‌గా నియమించడం నా ఒక్కరికే కాదు యాదవ కులాన్నంతటి ఆ గౌరవం దక్కేలా ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి ఒకే ఒక్కరు జగన్మోహన్ రెడ్డి అన్నారు. బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ పేదవాడికి, ధనికునికి, స్థానికుడికి, స్థానికేతరుడికి పోటీ అని కడప వానికి అనకాపల్లితో సంబంధం ఏంటని ప్రజలు కచ్చితంగా బుద్ధి చెప్తారని అన్నారు. బ్యాంకులో లూటీ చేసిన వ్యక్తికి అనకాపల్లిలో పార్లమెంటు సభ్యుడిగా కాదు అనకాపల్లి ప్రజలు ఎన్నికల తదనంతరం పార్సల్ చేసి కడప పంపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో దంతులూరి దిలీప్ కుమార్, కన్నారావు, వార్డ్ మెంబర్ భాస్కరరావు తదితర యాదవ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాలలో
సత్తా చాటిన డైట్ విద్యార్థులు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: స్థానిక దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) అటానమస్ కళాశాలనందు ఇంజినీరింగ్ ఆఖరి సంవత్సరం విద్యార్థులు యస్4 ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ వారు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో అద్భుత ప్రదర్శన కనబరిచి ప్లేసెమెంట్ సాధించారు. యస్ 4 ప్రయివేట్ లిమిటెడ్‌లో బీఎం ఇంజనీర్‌గా ఆఫర్ లెటర్ అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ కోర్ ఇంజనీరింగ్ అయిన సివిల్, ఎలక్ట్రికల్ విద్యార్థులకు ప్రత్యేకంగా ఆధునిక ప్రపంచంలో ఎక్కువ ప్రాముఖ్యత ఉన్న కోర్సులను క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రెనింగ్‌లో భాగంగా అందిస్తామని తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ వైకుంఠరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో డైట్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది అని తెలుపుతూ ఈ నియామకాలు దానికి

ఉదాహరణ అని అభిప్రాయపడ్డారు. సివిల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు కోర్ కంపెనీలలో ప్రాంగణ నియామకాలు నిర్వహించడంలో కళాశాల పాత్రను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రెనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ హేమంత్ కుమార్, కళాశాల చైర్మన్, ప్రిన్సిపాల్, డీన్ అకాడెమిక్స్ డాక్టర్ కే పార్వతి, డీన్ అడ్మినిస్ట్రేషన్ ఈశ్వర రావు గారు, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీ కృష్ణ నాగ్, వివిధ విభాగాధిపతులు, ప్లేసెమెంట్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

లైన్ కొత్తూరులో బీజేపీ నాయకులు ప్రచారం

విశాలాంధ్ర - యలమంచిలి: మండలంలోని లైన్ కొత్తూరు గ్రామంలో బిజెపి నాయకులు నక్కా శివశంకర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. లైన్ కొత్తూరులోని ప్రతి గడపకు వెళ్లి సుందరపు విజయ్ కుమార్‌కి సీఎం రమేష్‌కి గాజు గ్లాసు, కమలం పువ్వు గుర్తులపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం గ్రామాలలోని ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న మహిళల దగ్గరికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ఆ పార్టీ నాయకులు చేసినటువంటి అక్రమాలను అన్యాయాలను మహిళలకు వివరించారు. అలాగే వచ్చే ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు చేకూరబోయేటటువంటి సంక్షేమ పథకాలను మహిళలకు వివరించారు. ఈ ప్రచారంలో బిజెపి నాయకులు రాజాన సత్యనారాయణ, పప్పు ఈశ్వరరావు, పిట్టా దాసు, ముక్కుర్తి రమణ, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం సోమనాయుడు, జిల్లా జాయింట్ సెక్రెటరీ కొట్టారు నరేష్, గుర్రాల శేఖర్, లవడు లోవరాజు, నియోజకవర్గ కోర్ కమిటీ సభ్యులు పల్లా సత్యనారాయణ, చిట్టిబాబు, భాస్కర్, అనపర్తి రాజు, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ, కార్యదర్శి ఆడారీ రమనబాబు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, టిడిపి నాయకులు కర్ణం రవి, ఆడారి ఆదిమూర్తి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో పలువురు చేరిక

విశాలాంధ్ర - యలమంచిలి: మున్సిపాలిటీలోని 12వ వార్డుకు చెందిన లొట్ల రమేష్ బాబు, సూరంపూడి శ్రీను, గంటా వీరబాబు, నగిరెడ్డి హేమంత్, దొడ్డి పైడికొండ, దొడ్డి పైడయ్య, దొడ్డి శివ, దొడ్డి క్రాంతి, దొడ్డి సాయికుమార్, బి కార్తీక్, ఆర్ శ్రీకాంత్, వీరందరూ అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి యలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వీరందరికీ జనసేన పార్టీ కండువావేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికలలో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి పట్టణ జనసేన నాయకులు గుర్రాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలే జగన్ విజయానికి శ్రీరామ రక్ష

వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి అవ్వా, అమ్మ, అక్క చెల్లెళ్ల ఓట్లతో జగన్ విజయానికి మహిళలే శ్రీరామ రక్షగా నిలుస్తారని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు అన్నారు. రింగ్ రోడ్డులో వున్న పార్టీ ఆఫీసులో మాట్లాడుతూ అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు 1,10,621, పురుషులు 1,03,088 ఉండగా, పార్లమెంటు సిగ్మెంటుకు మొత్తం 12,89,371 ఓటర్లులో మహిళ ఓటర్లు 6,62,022 ఉన్నారన్నారు. సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు మొదలగు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. అమ్మఒడితో పిల్లల చదువులు, చేదోడుతో చిన్న పాటి వ్యాపారాలు, విద్యా దీవెనతో ఉన్నత చదువులు, డ్వాక్రా రుణాలపై వడ్డీ మాఫీ, ఫించన్ తో కుటుంబ పోషణ ఉండటానికి జగనన్న ఇళ్లు అందించారన్నారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ఎ.వి.రత్నకుమారి, ఎ.పి.చాత్తాద శ్రీ వైష్ణవ కార్పరేషన్ డైరెక్టర్ తొండి గీతాంజలి, 83వ వార్డు కన్వీనర్ జె.గౌరీప్రియ, ఏడువాకుల నారాయణ రావు, కాండ్రేగుల రాము, శరకడం భాస్కరరావు, సత్యన్నారాయణ మాష్టారు, రాపేటి మహాలక్ష్మి నాయుడు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పింఛన్ల చెల్లింపులో జాప్యం తగదు

విశాలాంధ్ర - భీమిలి: పెన్షన్ దారులకు పింఛన్ సకాలంలో చెల్లించాలని తగరపువలస సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం చెల్లిస్తున్న వృద్ధాప్య, వికలాంగ, వితంతు పింఛన్లను ఒకటవ తేదీన చెల్లించకుండా బ్యాంకులలో జమ చేసినందున వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగా సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పింఛన్లను చెల్లించేందుకు అవకాశం ఉన్నా రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కావాలని పింఛన్లను బ్యాంకుల ఖాతాలలో వేసి లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. దీన్ని చిట్టివలస లేబర్ యూనియన్ తరపున, సిపిఐ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ కార్యదర్శి కానూరి రాంబాబు, యూనియన్ కార్యదర్శి కె ఈశ్వరరావు, సిపిఐ నాయకులు ఎం అప్పలరాజు, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్ల అప్పలసూరి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

భారత ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిష్పక్షపాతంగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల అధికారులను ఆదేశించారు. 4 దశ ఎన్నికలు జరుగే రాష్ట్రాల ఎన్నికల అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా శుక్రవారం ఈ సందర్భంగా ఈసిఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ మాట్లాడుతూ హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా రీ పోల్ కు తావు లేకుండా పారదర్శక నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా అందరూ కృషి చేయాలని కోరారు. ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కీలకమనికి ఈవిఎంలపై వారు పూర్తి అవగాహన కలిగి వుండాలన్నారు. పోలింగ్‌లో చేయాల్సిన, చేయకూడని అంశాలపై క్షుణ్ణమైన అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడా హింసాత్మక సంఘటనలు జరుగకుండా ఎన్నికల మార్గదర్శకాలననుసరించి సమన్వయంలో ప్రశాంత వాతావరణంలో జరిపించా లన్నారు. పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూంలో భద్ర పరచాలని, వీడియోగ్రఫీ ఉండాల న్నారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్, పోల్ అయ్యాక రిసెప్షన్ సక్రమంగా ఉండాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూం నుండి ఏర్పాట పరిశీలన, పర్యవేక్షణ ఉండాలన్నారు. పోలింగ్‌కి 72 గం. ల ముందు నుండి ప్రచారం చేయకూడదని, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు, ఆకర్షించేందుకు అభ్యర్థులు, పార్టీలు ప్రయత్నించకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కరెంటు, త్రాగు నీరు తదితర మౌలిక సదుపాయాలు ఉండాలన్నాపస.. ఫస్ట్ ఎయిడ్ ఏర్పాటు, నీడకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అనకాపల్లి జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సాధారణ పరిశీలకులు దర్జీత్ సింగ్ మంగత్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సిద్దంగా వున్నారని తెలిపారు. అవసరమైన అన్ని ముందస్తు చర్యలను తీసుకుంటున్నట్లు చెప్పారు. పోలీస్ అబ్జర్వర్ రాకేష్ కుమార్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏర్పాటు అయ్యాయని స్వయంగా పరిశీలించామని తెలిపారు. పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు గోపాలస్వామి మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు, అంతర్ జిల్లాల చెక్ పోస్టులు ఏర్పాటు ఉన్నాయని ఎప్పటికప్పుడు సీజర్ అంశాలు, ఎన్నికల వ్యయ పరిశీలన జిల్లాలో పక్కాగా ఉన్నాయని తెలిపారు. కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి వివరిస్తూ రాజకీయ పార్టీల అభ్యర్థులతో సమావేశం నిర్వహించి తదుపరి ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులు బిఎల్వోల ద్వారా సంబంధిత ఓటరుకు పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. శత శాతం వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ నియామకం అవసరం మేరకు వీడియోగ్రఫీ చేపడుతున్నామని తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పాక్షిక పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని వివరించారు. కనీస మౌలిక సదుపాయాలు పోలింగ్ కేంద్రాలలో కల్పించడంతో పాటు షెడ్, వీల్ చైర్స్, ర్యాంపు, మెడికల్ టీమ్ ఫ్లూయిడ్స్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎస్పీ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ సెన్సిటివ్ కేంద్రాలలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధంచేశామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పరిశీలకులు ఎస్.సంజయ్ గాంధీ, ఆశిష్ కుమార్ పాండే, నియోజకవర్గాల ఆర్.ఓ.లు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - పరవాడ: రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని జనసేన మండల ఇన్‌చార్జి పంచకర్ల ప్రసాద్, మాజీ ఎంపీపీలు పైల జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు కోరారు. శుక్రవారం ఉదయం రావాడ పంచాయితీలో ఉపాధి కూలీల పని ప్రదేశానికి వెళ్లి వారితో సమావేశమయ్యారు. ఉపాధి కూలీలకు ఉమ్మడి మెనిఫెస్టోలోని సంక్షేమ పథకాలు వివరించి కూటమి అభ్యర్థులను ఆదరించాలని కోరారు. గాజు గ్లాసుపై ఓటేసి ఎమ్మెల్యేగా పంచకర్ల రమేషబాబును, కమలం గుర్తుపై ఓటేసి ఎంపీగా సీఎం రమేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న, సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, టీడీపీ,జనసేన, బీజేపీ నాయకులు సారిపిల్లి జోగునాయుడు, మోటూరు హరిబాబు, మొల్లి గంగాధర్, బండారు అప్పలనాయుడు, మేడిశెట్టి మాణిక్యం పాల్గొన్నారు. అలాగే వరవాడ సినిహోహోల్ కూడలిలో సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, టీడీపీ నాయకుడు పైల రామచంద్రరావు, బీజేపీ నాయకుడు గండి నమో, జనసేన నాయకుడు రెడ్డి శ్రీను తదితరులు ఇంటింటా ప్రచారం చేసారు. గాజు గ్లాసు, కమలం గుర్తులపై ఓట్లేసి పంచకర్ల రమేష్‌బాబును,సీఎం రమేష్‌ను గెలిపించాలని కోరారు. బొద్దపు అయ్యబాబు, కూండ్రపు సోమునాయుడు, గండి ఈశ్వరరావు, బండారు రాజు, సిరిపురపు రాజేష్, గండి మహేష్, వేచలపు సత్యం తదితరులు పాల్గొన్నారు. పెదముషిడివాడ పంచాయితీ పరిధి గండివానిపాలెం, నక్కవానిపాలెం, పచ్చిగోరువానిపాలెం గ్రామాల్లోని ఉపాధికూలీలను కలిసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బలిరెడ్డి అప్పారావు, బంధం రమణ, ఒమ్మి వెంకట్రావు, కరణం నర్సింగరావు, నారపిన్ని సంతోష్ తదితరులు పాల్గొన్నారు. ముత్యాలమ్మపాలెంలో కూటమి నాయకులు అర్జిల్లి అప్పలరాజు, వాసుపల్లి సోమశేఖర్ తదితరులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గాజుగ్లాసు, కమలం గుర్తులపై ఓట్లేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

పోలింగ్ సమయాన్ని రెండు గంటలు పెంచండి

లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రాష్ట్రంలో మే 13న జరగనున్న ఎంపీ, ఎమ్మెల్యేల సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని రెండు గంటలు పెంచాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు లేఖ రాసామని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో లేఖను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎండల తీవ్రతను గుర్తించి ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోవాలని, ఓటు వేయడానికి వచ్చే వృద్ధుల పరిస్థితిని అధికారులు అంచనా వెయ్యాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 4.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని 46,389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారని ఒక్కో పోలింగ్ కేంద్రంలో సుమారు 15 వందలమందికి ఓటు వేసే అవకాశం ఉందని ఎండకి తట్టుకోలేక సాయంత్రం వచ్చే ఓటర్లుతో పోలింగ్ కేంద్రాల వద్ద రద్దీ పెరిగేకొద్దీ సిబ్బందికి ఇబ్బందులు పెరుగుతాయని, అందుకే సమయం పెంచాలని, కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే తెలంగాణాలో ఒక గంట పెంచిందని భీశెట్టి గుర్తు చేశారు.

వాలంటరీలపై చర్యలు తీసుకోండి

రాష్ట్రంలోని కొంతమంది వలంటీర్లు అధికార పార్టీకి ప్రచారం చెయ్యడంలో భాగంగా విచ్చలవిడిగా బాధ్యత మరిచి ప్రవర్తిస్తున్నారని, ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తుమ్మపాల మాజీ ఎంపిటిసి, జనసేన నాయకుడు కనుబుద్ది నరసింగరావు, పౌర వేదిక ప్రతినిధి కొలసాని రమణ, గ్రామీణ వైద్యుల సంఘం నాయకుడు ఆడారి శ్రీనివాసరావు, సాలపు మధు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్

విశాలాంధ్ర - యలమంచిలి: యలమంచిలిలో రైలు ప్రయాణికులకు అధికారులు గుడ్‌న్యూస్ చెప్పారు. సికింద్రాబాద్ నుండి బ్రహ్మపూర్ మీదుగా నడిచే సమ్మర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 11వ తేదీ నుండి యలమంచిలి స్టేషన్‌లో ఆపాలని రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల నుంచి వస్తున్న రిక్వెస్ట్‌లతో తాజాగా నిర్ణయం తీసుకున్నారు. యలమంచిలి ప్యాసింజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వల్ల మన యలమంచిలికి ప్రత్యేక రైలు హోల్ట్ ఇచ్చారు. యలమంచిలి రైల్వే స్టేషన్‌లో 07035 / 07036 సికింద్రాబాద్ - బ్రహ్మపూర్ సమ్మర్ వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు సికింద్రాబాద్‌లో రాత్రి 9.45 గంటల బయలుదేరుతుందని రైలు యలమంచిలి వచ్చే సమయం ఉదయం 8 అవుతుందని తెలిపారు. ఈ ట్రెన్ ఉదయం 02:45 బ్రహ్మపూర్‌కి చేరుకుం టుందని అన్నారు. అలాగే రైలు బ్రహ్మపూర్‌లో ఈ నెల 12వ తేదీన బయలు దేరుతుందని తెలిపారు. అనంతరం ఈ ట్రెన్ మే నెలలో ప్రతి శనివారం, మంగళవారం 11, 14 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి బ్రహ్మపూర్ బయలు దేరుతుందని తెలిపారు. ఈ ట్రెన్ మే నెలలో ప్రతి ఆదివారం, బుధవారం 12, 15 తేదీల్లో సికింద్రాబాద్ వైపు బయలుదేరుతుందని తెలిపారు. ఈ మేరకు ప్రయాణికులు గమనించాలని రైల్వే శాఖ అధికారులు కోరారు.